# 7

# న్యాయాధిపతులు మరియు రూతు: అల్లరి మధ్యలో అనురాగం

**చదువవలసిన అధ్యాయాలు:** న్యాయాధిపతులు 1-4, 6-16; రూతు 1-4.

### శీర్షిక

దేవునిచే లేపబడిన నాయకులకు న్యాయాధిపతులు అనే బిరుదు యివ్వబడెను (2:16) ఇది యెహోషువ మరణానంతరం జరిగింది. గ్రీకు బిరుదుకు కేవలం "న్యాయాధిపతులు" అని అర్థం, కాని వారిలో ఎక్కువమంది కోర్టులో అధ్యక్షులుగా కూర్చుండలేదు. హెబ్రీలో ఈ బిరుదుకు "న్యాయాధిపతులు, ఏలికలు, విడిపించువారు" అనే విస్తారమైన భావముంది.

రూతు అనే పేరు రూతు అనే ప్రధానమైన పాత్రలలోనుండి తీయబడింది. రూతు, మోయాబీయురాలు, నిజ దేవునియందు ఆమె విశ్వసించడానికి వచ్చింది.

### పూర్వ చరిత్ర

న్యాయాధిపతుల కాలము ఇశ్రాయేలీయుల మధ్య అల్లరిగానున్న కాలము. యెహోషువ మరణానంతరం, కేంద్రమైన ప్రభుత్వమేదీ లేదు; వారిలో "ప్రతివాడును తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచు వచ్చెను" (17:6; 18:1; 19:1; 21:25).

ఆ దేశ నివాసులను పూర్ణంగా పారద్రోలమని దేవుడు ఇశ్రాయేలీయులకు సెలవిచ్చినను, వారు ఆలాగున చేయలేదు (1:21-36). వారి మధ్యనున్న విగ్రహారాధకులచే ప్రభావితం చేయబడి, ఇశ్రాయేలీయులలో అనేకులు దేవునినుండి తొలిగిపోయారు. వారు యిలా చేసినప్పుడు, ఇతర జనములు వారిని అణచునట్టుగా అనుమతించాడు. దానితో వారు మారుమనస్సు పొందినప్పుడు, వారిని విడిపించే "న్యాయాధిపతిని" దేవుడు పంపాడు (2:16-19). కొంత కాలంవరకు ప్రజలు దేవునికి లోబడియుంటారు. అటు తరువాత వారు మరల *విగ్రహారాధనలో* పడతారు. తిరిగి మొత్తం మరల *ప్రారంభమౌతుంది.*

రాజులవలె న్యాయాధిపతులు దేశమంతటిని ఏలుబడి చేసేవారు కారు, ప్రత్యేకమైన అవసరత దేవునిచే లేపబడిన స్థానికుడైన విమోచకులు రాజులవంటివారు కారు. వారి పని ఒకదానిపై ఒకటి అతి వ్యాప్తియగుతుంటాయి.

న్యాయాధిపతుల గ్రంథం చదువుతూ ఉంటే, దేశంలో బలత్కారము జరుగుతున్నట్టు మాత్రమే కన్పిస్తుంది; కాని మధురమైన, నెమ్మదియైన రూతు గ్రంథము "న్యాయాధి

పతులు ఏలిన దినములయందు” పెట్టబడింది. అల్లరి మధ్యలో, సామాన్య జనులు తమ దేవునియందలి విశ్వాసంవలన తమ జీవితాలను జీవిస్తునేయున్నారు.

రాజైన దావీదు యొక్క వంశావళి క్రమాన్ని స్థిరపరచడమే రూతు గ్రంథం యొక్క ప్రాథమిక ఉద్దేశమైయున్నట్టు గోచరిస్తుంది (4:21, 22), మరియు, కట్ట కడపటిగా, ప్రభువైన యేసు యొక్క వంశావళి (మత్తయి 1:5, 6). ఈ వచనాలు ఎవరు వ్రాశారో తెలియదు; ఇశ్రాయేలీయుల చివరి సైన్యాధిపతియైన సమూయేలు అయ్యుంటాడనేది మంచి ఊహ.

**న్యాయాధిపతుల అవుట్‌లైన్**

పూర్వ చరిత్ర: స్థానికులను ఇశ్రాయేలీయులు వెళ్లగొట్టలేదు (1), దేవుడు ఆనందించలేదు (2:1–5). దుష్ట చేష్టల పరంపర ఆరంభమయ్యింది (2:6–3:4).

I. మొదటి చక్రము.
   A. భ్రష్టత్వము (3:5–7).
   B. అణచివేత: మెసొపొతమియులు (3:8).
   C. విడుదల: ఒత్నీయేలు (3:9–11).

II. రెండవ చక్రము.
   A. భ్రష్టత్వము (3:12ఎ).
   B. అణచివేత: మోయాబీయులు, అమ్మోనీయులు, అమాలేకీయులతో (3:12బి–14).
   C. విడుదల: ఏహూదు (3:15–30).

III. మూడవ చక్రము.
   A. అణచివేత: ఫిలిష్తీయులు (3:31).
   B. విడుదల: షమ్గరు (3:31).

IV. నాల్గవ చక్రము.
   A. భ్రష్టత్వము (4:1).
   B. అణచివేత: కనానీయులు (4:2, 3).
   C. విడుదల చేసినవారు: దెబోరా, బారాకులు (4:4–5:31).

V. అయిదవ చక్రము.
   A. భ్రష్టత్వము (6:1ఎ).
   B. అణచివేత: అమాలేకీయులతో మిద్యానీయులు (6:1బి–10).
   C. విడుదల చేసినవాడు: గిద్యోను (6:11–8:32).

D. మరల భ్రష్టత్వము (8:33–35).
E. బలాత్కారముగా వచ్చినవాడు: అబిమెలెకు (9).
F. విడుదల చేసినవారు: తోలా (10:1, 2,) మరియు యాయీరు (10:3–5).

VI. ఆరవ చక్రము.
A. భ్రష్టత్వము (10:6).
B. అణచివేత: ఫిలిష్తీయులు, అమ్మోనీయులు (10:7–18).
C. విడుదల చేసినవారు: యెఫ్తా (11:1–12:7), ఇబ్జాన్ (12:8–10), ఏలోను (12:11, 12), మరియు అబ్దోను (12:13–15).

VII. ఏడవ చక్రము.
A. భ్రష్టత్వం (13:1ఎ).
B. అణచివేత: ఫిలిష్తీయులు (13:1బి).
C. విడుదల చేసినవాడు: సమ్సోను (13:2–16:31).

అనుబంధము: నైతిక వాతావరణం (17:21).

**రూతు యొక్క అవుట్‌లైన్**

ప్రసంగపు అవుట్‌లైన్ చూడు.

**న్యాయాధిపతులు, రూతునుండి పాఠాలు**

దేవుని మార్గానికి బదులు నరుడు తన మార్గాన్ని వెంటాడినప్పుడు, క్రమము తప్పిన స్థితి నెలకొంటుంది. దేవుడు తన ప్రజల మధ్య పాపాన్ని సహించడు. మనలను మేల్కొల్పడానికి శిక్షను పంపవచ్చు. మనం మారుమనస్సు పొందితే, దేవుడు తిరిగి మనలను చేర్చుకుంటాడు.

మనం మన పిల్లలకు ఉపదేశం చేయాలి. మనం తప్పిపోయినట్టయితే (న్యాయాధిపతులు 2:10–13 చూడు) సంఘం ఒక తరంలోనే కన్పించకపోవచ్చు.

లోకము యొక్క దుస్థితి ఎలాగున్నా, నయోమి, రూతు, బోయజులవలె మన దేవునికి నమ్మకమైన జీవితాలను మనం జీవించవచ్చు.

అతి ముఖ్యమైనదేమంటే, ప్రభువైన యేసును లోకంలోనికి తీసికొని వచ్చుటకు దేవుడు తన సంకల్పాన్ని జరిగించుకొంటూ వస్తున్నాడు!

## ప్రేమ కథ (రూతు)

న్యాయాధిపతుల యొక్క అల్లరితో కూడిన ఏలుబడిని మనం చదివిన తరువాత, ఇశ్రాయేలీయులు కేవలం భ్రష్టత్వము, నైతికంగా దిగజారిన స్థితితోనే నింపబడియున్నారని మనం తలంచుకోవచ్చు. విశ్వాసము, మంచితనము, మరియు ప్రేమ నెమ్మదిగానున్న దృశ్యాల్లో యింకా నిలిచియుండినట్టు రమ్యమైన రూతు గ్రంథము చూపుతుంది. బహు హీనంగా ఉన్న కాలములలో సహితం, దేవునికి నమ్మకమైనవారు ఉన్నారు.

ఈ ప్రేమ కథ నిజంగా మూడు ప్రేమ కథలు కలిగియున్నది. మొదటి రెండును రూతు మీద కేంద్రీకృతమైయున్నాయి: నయోమిపట్ల రూతు కనుపరచిన ప్రేమ కథ; మరియు రూతు బోయజుల కథ. మూడవ ప్రేమ కథ అంత తేటగా కన్పించదు, కాని అది బహు ముఖ్యమైనది. కథను తిరిగి చెప్పేటప్పుడు నీవు దాన్ని గుర్తించగలవేమో చూడు.

I. రూతు నయోమిలు ఒకరిపట్ల ఒకరికి గల ప్రేమ.
   A. పాలస్తీనాలో కరవు రాగా ఎలీమెలెకు, నయోమి, వారికి కలిగిన యిద్దరు కుమారులు మోయాబు దేశానికి వెళ్లారు. అక్కడ విపత్తు వెంట విపత్తు వారికి కలిగింది. ఎలీమెలెకు చనిపోయాడు. కుమారులు మోయాబు స్త్రీలైన రూతు, ఓర్పా అనేవారిని పెండ్లి చేసికొంటారు. ఆ యిద్దరు కుమారులు కూడా చనిపోతారు (1:3–5, 13, 20, 21).
   B. యూదాలో పరిస్థితులు మెరుగుపడ్డాయని తెలిసికొని, నయోమి తిరిగి యింటికి వెళ్ల తీర్మానించుకుంది. ఆమె కోడండ్రు ఆమెతో సరిహద్దువరకు వచ్చారు. నయోమి ప్రేరేపణతో ఓర్పా తిరిగి వెళ్లింది (1:8–10, 14), అయితే రూతు నయోమిని విడిచిపెట్టడానికి నిరాకరించింది (1:15–17).
      1. 1:16, 17లో బైబిల్లో సమర్పణతో కూడిన గొప్ప ప్రతిపాదనలలో ఒకటి ఉంది. మరియొకరి ఆనందంకొరకు ప్రేమ తనకు తాను త్యాగం చేస్తుంది.
      2. మన జతతో ఈలాటి సమర్పణ మనం కలిగియుండవలసియుంది. ఈలాటి సమర్పణ మన ప్రభువుపట్ల మనకు ఉండవలసియుంది.

II. రూతు బోయజులు ఒకరిపట్ల ఒకరికి గల ప్రేమ.
   A. తనను నయోమినీ పోషించుకొనుటకు గాను రూతు పొలములో పరిగె ఏరుకొనుటకు వెళ్లింది (లేవీయకాండము 23:22 గమనించు). ఆమె పరిగె ఏరుకొనుచుండగా, ఆమెకు బంధువు అయిన బోయజు పొలంలోనికి వస్తాడు (2:1, 4), తన త్యాగపూరితమైన ప్రేమ

తెలియబడినట్టు చెప్పి (2:11, 12) తన పొలములోనే పరిగె ఏరుకొనుమని బోయజు అంటాడు. ఆమె శీలం బోయజుకు నచ్చింది. తన సొంత పనికత్తెల ప్రక్కనే పరిగె ఏరుకొనే అనుమతిని యిస్తాడు (2:11, 12; 2:5, 6). ఆమె ఏరుకొనినవి తూమెడు యవలు – యిద్దరికి చాల రోజులు వస్తాయి.

B. బోయజు తనకు సమీప బంధువని నయోమి గుర్తిస్తుంది (2:19, 20) మరియు "అది మంచిదనెను" (2:22). చనిపోయినవారి సొత్తును విడిపించడానికి సమీప బంధువుకు ధర్మశాస్త్రము అనుమతినిచ్చింది (లేవీయకాండము 25:25) మరియు చనిపోయినవారి పేరు మరువబడకుండునట్లు సంతానం కలిగించే బాధ్యతను అది మోపుతుంది (మత్తయి 22:24 చూడు).

C. బోయజు రూతుకు అనురాగాన్ని కనుపరచుతాడు కాని వివాహానికి ముందుకు రాడు. ఆ స్థలానికి, సమయానికి సంబంధించిన ఆచారాలను ఎరిగిన నయోమి, తాను యిష్టపడుతున్నట్టు బోయజుకు ఎరుకచేయ రూతుకు తెలిపింది.

1. రూతు బోయజు కాళ్లవద్ద (3:9, 10). బోయజు తుళ్లిపడి లేచాడు! సమస్తం మేలు కలుగుటకు సమకూడి జరుగుతాయని నయోమికి తెలుసు (3:18).
2. బోయజు మరియు మొదటి హక్కుగల బంధువుడు (4:1, 3–6, 8). చెప్పుకు సంబంధించిన నియమం (ద్వితీయోపదేశకాండము 25:9నుండి.).

D. కడకు బోయజు, రూతుల వివాహం, కుమారుడు పుట్టడం (4:13).

III. ఇశ్రాయేలుపట్లను, మనపట్లను దేవుని ప్రేమ.

A. ఎక్కువ తేటగా కన్పించని ప్రేమ కథ తన ప్రజలపట్ల దేవుని ప్రేమ.

1. సంగతులు దేవుని వశంలో ఉన్నాయనడానికి ఈ గ్రంథంలోని అనేక రెఫరెన్సులను గమనించు (1:6, 8, 9, 17, 20, 21; 2:4, 12; 4:11–14). నయోమి యొక్క దైవ తత్వశాస్త్రాన్ని మనం తర్కించవచ్చు (1:20, 21), కాని ఆమె విశ్వాసాన్ని కాదు.
2. ఈ కథను దేవుడు బైబిల్లో ఎందుకు ఉంచాడు?
   - ఎ. ఎందుకంటె, ప్రేమ ఒక రమ్యమైన సంగతి.
   - బి. మానవుల పట్ల ఆయన తన ఏర్పాటును జరిగిస్తున్నట్టు కనుపరచడానికి. రాజైన దావీదునొద్దకు నడిపించిన తీగెను దేవుడు యిక్కడ స్థాపించాడు (4:17)!

B. ఇశ్రాయేలీయుల పట్ల దేవుని ప్రేమను, మనపట్ల దేవుని ప్రేమను రూతు గ్రంథం చూపుతుంది.

1. కాలాలు ఎలాగున్నా, దేవుడు యింకను తన ప్రేమను కనుపరచునని ఇశ్రాయేలుకు ఈ గ్రంథం చూపుతుంది.
    ఎ. తనయందు నమ్మికయుంచిన సామాన్య జనుల జీవితాల్లో ఆయన పని చేస్తున్నాడు.
    బి. రాజైన దావీదును యివ్వడానికి ఇశ్రాయేలు జనాంగంలో ఆయన పని చేశాడు.
2. ఈ గ్రంథం మనతో కూడ మాట్లాడుతుంది: కాలాలు ఎలాగున్నా దేవుడు తన ప్రేమను కనుపరచుతాడు.
    ఎ. సాధారణమైన విధానంలో తన ప్రజలకు దేవుడు తన ప్రేమను చూపుతాడు. దావీదునొద్దకు నడిపింపబడిన తీగె కడకు క్రీస్తునొద్దకు వస్తుంది (మత్తయి 1:15, 16)!
    బి. మనం జీవించుతున్న అనుదినం దేవుడు తన ప్రేమను మనపట్ల చూపుతున్నాడు!

ముగింపు

A. రూతు నయోమిని ప్రేమించడం మాత్రమే కాదు, నయోమి రూతును ప్రేమించింది.
B. బోయజు రూతును ప్రేమించాడు, అయితే రూతు కూడ బోయజును ప్రేమించింది.
C. దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు.
D. ప్రేమ ఏక పక్షమైనదైయుండడం విచారకరం కాదా (1 యోహాను 5:2, 3)?